## కల్వకుర్తి మున్సిపల్ ఎన్నికల ఇన్‌ఛార్జిగా జూపల్లి భాస్కర్‌రావు

3



www.netifocusnews.com
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
గురువారం 5, ఫిబ్రవరి 2026
పేజీలు:4

# నాడు సంక్షోభం..
# నేడు సంక్షేమం



- కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం
- మరో ఎనిమిదేళ్లు కాంగ్రెస్ ప్రభుత్వమే ఉంటది
- 33, 24 వార్డుల్లో మార్నింగ్ వాక్ చేసిన ఎమ్మెల్యే మేఘారెడ్డి



వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)-ఫిబ్రవరి 4:

గత ప్రభుత్వ హయాంలో సంక్షోభం ఏర్పడితే.. నేటి కాంగ్రెస్ ప్రభుత్వంలో సంక్షేమం చేపట్టామని ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. మునిసిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం వనపర్తి పట్టణంలోని 33, 24వ, వార్డుల్లో మార్నింగ్ వాక్ చేస్తూ ఇంటింటికి తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాల ను వివరించారు. 33వ వార్డులో కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి ఎస్ఎల్ఎన్ మాధవి రమేష్, 24వ, మిగతా 2లో..





# కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను
# ఆశీర్వదించాలి

- ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి



కల్వకుర్తి, (నేటి ఫోకస్‌న్యూస్)-ఫిబ్రవరి 4:

కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని రెండో, మూడవ వార్డు కౌన్సిలర్ అభ్యర్థులుగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ప్రియాంక రంజిత్, లాలూ నాయక్‌లను అధిక మెజార్టీతో గెలిపించి ఆశీర్వదించాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. బుధవారం కల్వకుర్తి మున్సిపల్ రెండో,మూడు వార్డులలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణ రెడ్డి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన అభివృద్ధి పనులను సంక్షేమ మిగతా 2లో..



# నాడు సంక్షోభం.. నేడు సంక్షేమం

(మొదటి పేజీ తరువాయి)

వార్డు కౌన్సిలర్ అభ్యర్థి జయమ్మ శ్రీనివాసులుకు గంపగుత్తగా ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల లోనే నిరుపేదలకు 5 లక్షల వ్యయంతో నిర్మించే ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు సన్న బియ్యం ఉచిత విద్యుత్తు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వనపర్తి పట్టణంలో 50 కోట్లతో సిసి రోడ్ల నిర్మాణం 23 కోట్ల రూపాయలతో పాలిటెక్నిక్ కళాశాల పునర్నిర్మాణం వంటివి చేపట్టినట్లు ఆయన తెలిపారు.



# అతివేగంతో ట్రాక్టర్ బోల్తా..

- డ్రైవర్‌ను రెస్క్యూ చేసిన రేగా కాంతారావు
- 108 అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలింపు

ఆళ్లపల్లి, (ఫోకస్‌న్యూస్)-ఫిబ్రవరి 4:



అతివేగంతో అదుపుతప్పి ట్రాక్టర్ బోల్తా పడిన సంఘటన ఆళ్లపల్లి మండలంలో బుధవారం జరిగింది. ఎస్ఐ ఎం. సోమేశ్వర్ తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధి మర్కోడు పంచాయతీ కిచనపల్లి గ్రామానికి చెందిన పడిగ సూర్యప్రకాష్ ట్రాక్టర్ నడుపుకుంటూ వెళ్తున్నాడు. పాతూరు గ్రామంలోని మూలమలుపు వద్దకు రాగానే అతివేగంతో ట్రాక్టర్ తిప్పడంతో అదుపుతప్పి సూర్యప్రకాష్‌పైనే బోల్తా పడింది. అదే సమయంలో కొత్తగూడెం జిల్లాలో మున్సిపల్ ఎన్నికల ప్రచారం ముగించుకుని ఆళ్లపల్లి మీదుగా తన స్వగ్రామం కరకగూడెం వెళ్తున్న బీఆర్ఎస్ భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు, పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు ట్రాక్టర్ బోల్తా పడిన విషయాన్ని గమనించారు. 108 అంబులెన్సన్‌కు సమాచారం అందించి స్థానికుల సహాయంతో ట్రాక్టర్ ను జేసీబీతో పక్కకు తీపించారు. క్షతగాత్రుడిని చికిత్స కోసం 108లో కొత్తగూడెం ఆస్పత్రికి తరలించారు. రేగా మానవత్వంపై పలువురు హర్షం వ్యక్తం చేశారు.




# కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను ఆశీర్వదించాలి



(మొదటి పేజీ తరువాయి)

పథకాలను ప్రజలకు వివరించి కల్వకుర్తి మున్సిపల్ ఎన్నికల్లో జరుగుతున్న మున్సిపల్ పోరులో 2వ.3వ వార్డు లలో కాంగ్రెస్ పార్టీ గుర్తు హస్తం గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి, వేయించి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే కోరారు. రాబోయే మూడు సంవత్సరాలు రాష్ట్రంలో మన కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని మన ప్రియతమ నాయకులు గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో వార్డ్ నీ మరింతగా అభివృద్ధి మయంగా తీర్చి దిద్దుకుందామని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన 2,3, వ వార్డు సభ్యులు మాట్లాడుతూ మన వార్డు అభివృద్ధికి మీ అందరి ఆధార అభిమానాలు తొడవలని మీ ఆశీర్వాదం తో నన్ను గెలిపిస్తే మీ ఇంటి బిడ్డగా మీలో ఒకరిగా ఎల్లకాలం మీకు అందుబాటులో ఉంటూ వార్డ్ నీ అభివృద్ధి చేస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిషన్ సభ్యులు చారకొండ వెంకటేష్, 13వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి ఆనంద్ కుమార్, జమ్ముల శ్రీకాంత్, పూల్ సింగ్, పుట్ట శేఖర్, వార్డు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# విద్యుత్ సమస్యకు తక్షణ పరిష్కారం






## చెట్ల కొమ్మలను తొలగింపజేసిన సర్పంచ్ గారె సహేంద్ర భిక్షపతి

రాయపర్తి, ఫిబ్రవరి 04 నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి మచ్చ శ్రావణ్ రాయపర్తి

గ్రామ అభివృద్ధి మరియు ప్రజా సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని రాయపర్తి సర్పంచ్ గారె సహేంద్ర భిక్షపతి గారు పునరుద్ఘాటించారు.రాయపర్తి మండల కేంద్రంలోని 10 మరియు 11 వ వార్డులలో గత కొన్ని రోజులుగా విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. విద్యుత్ లైన్లు మరియు ట్రాన్స్‌ఫార్మర్‌లకు చెట్ల కొమ్మలు అడ్డుగా ఉండటం వల్ల తరచూ ఫ్యూజులు పోవడం, కరెంటు నిలిచిపోవడం జరుగుతోందని స్థానిక ప్రజలు సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లారు వెంటనే స్పందించిన సర్పంచ్ప్రజల విన్నపంపై సానుకూలంగా స్పందించిన సర్పంచ్ సహేంద్ర భిక్షపతి , తక్షణమే విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి స్వయంగా పర్యవేక్షించారు. లైన్లకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను సిబ్బందితో కలిసి తొలగింపజేశారు. దీంతో విద్యుత్ సరఫరాపునరుద్ధరణ జరిగి సమస్య పరిష్కారం కావడంతో వార్డు ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తూ సర్పంచ్ గారికి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాటు గారె కల్యాణి విష్ణు 9వ వార్డు సభ్యులు మహ్మద్ ఫెరోజ్ 10వ వార్డు సభ్యులు వెంకన్న విద్యుత్ లైన్ మెన్ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రచారంలో దూసుకెళ్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పులి మామిడి మమత రాజు



ఫోకస్ న్యూస్ : భామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ ఫిబ్రవరి 4

సదాశివపేట పట్టణంలోని 12 వవార్డులో భారీ జనసంద్రోహంతో గడప గడప తిరుగుతూ ప్రతి ఓటరును ఆకర్షిస్తూ కరపత్రాన్ని పంచుతూ 12 వ వార్డు అభ్యర్థి పులిమామిడి మమత రాజు దంపతులిద్దరూ కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజారిటీ అందించగలరని ఓటరు మహాషయులను విజ్ఞప్తిచేశారు.

ఇట్టి సందర్భంగా పులి మామిడి రాజు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన 6 గ్యారంటీలను ప్రజలకు అందజేస్తుందని అందువలనే ప్రజలందరూ కాంగ్రెస్ వెనకానే ఉన్నారని, బిఆర్ ఎస్ పార్టీ కనుమరుగై పోతుందని అన్నారు.

సంగారెడ్డి మరియు సదాశివపేట రెండు మున్సిపాలిటీలను కాంగ్రెస్ కైవసం చేసు కోబోతుందని వారు మీడియా ముఖంగా తెలియపరిచారు. ఇట్టి కార్యక్రమంలో 12 వ వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో స్వచ్ఛందంగా పాల్గొన్నారు. అదేవిధంగా 12 వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వడ్ల బింబాధర్ చారీ, బక్కప్ప, ఫయాజ్, మొయిజ్, రియాజ్, షకీల్, సురేష్, పి. ఎం. ఆర్ యువసేన నాయకులు మాణిక్యం, పరమదాసు, సంగమేష్, అనిల్, అఖిల్, అంజి, రాము, సోమ శంకర్,ఖరీం, అభిమానులు, మహిళలు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.



## కల్వకుర్తి మున్సిపాలిటీ ఎన్నికల ఇన్చార్జిగా జూపల్లి భాస్కర రావు

కల్వకుర్తి, నేటి ఫోకస్ న్యూస్ ఫిబ్రవరి 04:

తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో దీ=యా పార్టీ అధిష్టానం మేరకు మాజీ ౹ాూజూ చైర్మన్ జూపల్లి భాస్కర రావు ను కల్వకుర్తి మున్సిపల్ ఎన్నికల ఇన్చార్జిగా నియమించారు. కల్వకుర్తి మున్సిపల్ ఇంచార్జిగా కొనసాగుతున్న వాళ్య నాయక్ ను భూత్పూర్ ఇన్చార్జిగా నియమించారు. కల్వకుర్తి మున్సిపాలిటీ ఎన్నికల సమన్వయ కమిటీ సభ్యులు ఉత్సాహం కనబరిచారు.

కల్వకుర్తి మున్సిపాలిటీలో గులాబీ జెండా ఎగరడమే లక్ష్యంగా కార్యాచరణ పై, అలాగే ఎన్నికల్లో విజయం సాధించినందుకు అవసరమైన వ్యూహాలు, ప్రజల్లోకి వెళ్లే విధానం, బూత్ స్థాయి సమన్వయంపై కీలక సలహాలు, సూచనలు అందించాలనిలి కల్వకుర్తి మున్సిపాలిటీ సమన్వయ కమిటీ సభ్యులు గెలుపు దిశను చూపాలని కోరుతున్నారు..

## కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ ప్రారంభించిన టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి

ఫోకస్ న్యూస్ : స్టేట్ కోఆర్డినేటర్ భామిని రఘుపతి జనవరి 4





16వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొత్తగొల్ల లావణ్య చంద్రశేఖర్ గారు వారి వార్డులో కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ టీజీఐఐ సీ చైర్మన్ శ్రీమతి శ్రీ నిర్మలా జయప్రకాశ్ రెడ్డి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సి డి సి చైర్మన్ రామ్ రెడ్డి , కాన్స్టెన్సీ ఇంచార్జ్ చేర్యాల అంజన్న , మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సిద్ధన్న , మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిరు, మాజీ కౌన్సిలర్ అరుణ్, సర్పంచులు , బిట్ల ప్రేమ్ మరియు 16వ వార్డు మహిళలు, యువకులు, ఔటర్ మహాశయులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.



## బిఆర్ఎస్ అభ్యర్థి కొత్తగొల్ల సోమశేఖర్ ఇంటింటా ప్రచారం

నేటి ఫోకస్ న్యూస్ : బామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ జనవరి 4



సదాశివపేట మున్సిపాలిటీ ఎనిమిదవ వార్డు బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి కొత్తగొల్ల సోమశేఖర్ ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది ఇందులో భాగంగా అభ్యర్థి కొత్త గొల్ల సోమశేఖర్ మాట్లాడుతూ ఇదే గల్లిలో పెరిగిన వ్యక్తిగా ఎనిమిదో వార్డులోని ప్రతి ఇల్లు తెలిసిన వ్యక్తిగా ప్రతి సమస్యలు అవగాహన ఉన్న వ్యక్తిగా ప్రతి సమస్యను ఎమ్మెల్యే చింత ప్రభాకర్ అన్న గారి సహకారంతో పరిష్కరిస్తానని మీ ముందు ఉంటూ మీ యొక్క ప్రతి సమస్యను పరిష్కరించడం కోసము పాటుపడతానని తెలియజేస్తున్న ఒక్కసారి మీరు అందరూ ఆలోచన చేసి ఆశీర్వదించి మీ అమూల్యమైన ఓటు కారు గుర్తుకు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించవలసిందిగా ఎనిమిదో వాడు ఓటర్ మహాశయుల అందరికీ పేరుపేరునా నమస్కరిస్తూ తెలియజేస్తున్నాను జై తెలంగాణ జై జై తెలంగాణ ఈ యొక్క కార్యక్రమంలో వార్డు ప్రజలు బిఆర్ఎస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగిందిలి

# కెసిఆర్ ను కోల్పోవడం అభివృద్ధికి శాపంగా మారింది



**-నాడు కనురెప్పపాటు లేని కరెంట్ కోతలు.**

**-కోటి ఎకరాల సాగుకు నీళ్లు పారించిన ఘనత కెసిఆర్ పాలనకు నిదర్శనం.**

**-బిఆర్ఎస్ కార్నర్ మీటింగ్ లో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి, మాజీ శాసన మండలి చైర్మన్ స్వామి గౌడ్.**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వాన్ని కోల్పోవడం అభివృద్ధికి శాపంగా మారిందని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి, మాజీ శాసనమండలి చైర్మన్ స్వామి గౌడ్ లు అన్నారు. బుధవారం మున్సిపల్ ఎన్నికల సందర్భంగా చందాపూర్,అంబేద్కర్ చౌరస్తా కార్నర్ మీటింగులో పాల్గొని బిఆర్ఎస్ 6,7,8,22,23,24,25,26,33 వార్డుల అభ్యర్థులు కవితా నాయక్ ,ఎస్.పద్మ,శంకరమ్మ,అరుణ,శ్రీకర్ గౌడ్,శిరీష గౌడ్,రామకృష్ణ,శ్రీనివాసులు,అలేఖ్య



తిరుమల్ తరపున ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి,స్వామి గౌడ్ మాట్లాడుతూ జిల్లా తెచ్చి ఉపాధి అవకాశాలు పెంచామని ,సమీకృత మార్కెట్ సముదాయం,టౌన్ హాల్,పాలిటెక్నిక్ దురస్తూ,తాళ్ళ చెరువు దురస్తూ,24గంటల మంచినీరు ,పార్కుల సుందరీకరణ వంటి అభివృద్ధి పనులు పూర్తి చేశామని చెప్పారు. కాంగ్రెస్ నాయకులు మాయమాటలతో మభ్యపెట్టి అధికారంలోకి వచ్చి రెండేళ్లలో సాధించింది ఏమి లేదని కెసిఆర్ ముఖ్యమంత్రి కావాలంటే మున్సిపల్ ఎన్నికల విజయం నాంది కావాలని పిలుపు ఇచ్చారు. ప్రజ లు బిఆర్ఎస్ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు.



# తెలంగాణ మిర్చి రైతులకు గుడ్ న్యూస్

**ఎనుమాముల మార్కెట్‌లో భారీగా పెరిగిన ధరలు**

**దేశీ మిర్చి క్వింటా 41,200 రూపాయలకు అమ్మకం**

వరంగల్,ఫిబ్రవరి 4(నేటి ఫోకస్ న్యూస్):



తెలంగాణలో మిర్చి ధరలు గణనీయంగా పెరుగుతున్నాయి, రైతులకు ఆశాజనకంగా మారాయి. వరంగల్ జిల్లా ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌లో దేశీ మిర్చి క్వింటా 41,200 రూపాయలకు, ఎల్లో మిర్చి క్వింటా 44,000 రూపాయలకు అమ్ముడయ్యింది. వండర్ హాట్ మిర్చి ధర ఒక్కరోజులో 5,000 రూపాయలు పెరిగి క్వింటా 37,100కి చేరింది. అంతర్జాతీయ డిమాండ్ పెరుగుదల, ఇతర రాష్ట్రాల్లో ఉత్పత్తి తగ్గడం ఈ ధరల పెరుగుదలకు ప్రధాన కారణమని వ్యాపారులు తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా తక్కువ ధరల కారణంగా బాధపడ్డ రైతులకు ఈ పరిస్థితి పెద్ద ఊరటనిస్తుంది.వివిధ రకాల మిర్చి ధరలు ఊహించనంత వేగంగా పెరుగుతుండడం రైతుల ఆదాయాన్ని గణనీయంగా పెంచింది.

ఎల్లో, దేశీ, వండర్ హాట్ మిర్చి వంటి రకాల డిమాండ్ అంతర్జాతీయంగా కూడా ఎక్కువగా ఉండటంతో మార్కెట్ ఉత్సాహంగా ఉంది. రైతులు తమ ఉత్పత్తిని పెద్ద ధరకు విక్రయించగలిగితే, ఆర్థిక స్థితి మెరుగుపడుతుంది. వరంగల్ ఎనుమాముల మార్కెట్‌లో ప్రతి రకానికి ప్రత్యేక ధరలు ఉన్నాయని, ధరల పెరుగుదల కొనసాగుతుందని అధికారులు తెలిపారు. ధరల పెరుగుదల రైతుల ఉత్సాహాన్ని పెంచింది, కానీ నిలకడైన ఆదాయం కోసం మంచి మార్కెట్ వ్యూహాలు అవసరం.

పంటలను సరైన సమయంలో మార్కెట్లో విడుదల చేయడం, నిల్వ మరియు రవాణా సదుపాయాలను మెరుగుపరచడం కీలకం.

అంతర్జాతీయ మార్కెట్ ట్రెండ్‌లను గమనించి, ధరల మార్పులపై రైతులు సరిగా నిర్ణయాలు తీసుకోవాలి. ఈ పరిస్థితులు, రైతుల ఆర్థిక స్థితిని బలోపేతం చేస్తూ, స్థిరమైన లాభాలను అందించగలవని విశ్లేషకులు పేర్కొన్నారు.